మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 11-09-2025 | సంపుటి : 14 | సంచిక :96 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 11-09-2025 | Volume :14 | Issue:96 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

# కేంద్రమంత్రికి సీఎం విజ్ఞప్తి..



హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో కీలక అంశాలను ప్రస్తావించారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ఆయన.. రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ప్రాధాన్యతగల ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా జాతీయ సమైక్యత, గాంధేయ సిద్ధాంతాల ప్రాచుర్యం ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

మూసీ, ఈసీ నదుల సంగమం వద్ద "గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ'' నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇది దేశంలో సామరస్యానికి ప్రతీకగా నిలవనుందన్నారు. ప్రాజెక్టు పరిధిలో జ్ఞాన హబ్, ధ్యాన గ్రామం, మ్యూజియం, చేనేత ప్రదర్శన కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రణాళిక కు సాంస్కృతిక, పర్యాటక, చారిత్రక ప్రాధాన్యతను తెచ్చిపెడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అంతేకాకుండా.. గాంధీ సిద్ధాంతాలను ఆధునిక తరానికి చేరవేయడానికి ప్రత్యేకంగా రూపొందించే ''నాలెడ్జ్ సెంటర్''లో విద్యార్థులు, పరిశోధకులు భాగస్వామ్యం కావడానికి అవకాశం ఉంటుందని రేవంత్ తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత హైదరాబాద్ మాత్రమే కాక.. తెలంగాణ మొత్తం పర్యాటకరంగంలో కొత్త స్థాయికి చేరుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ఈ భూములు బదలాయింపు అంశంపై కేంద్రమంత్రి మంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రాజ్‌నాథ్ సింగ్‌తో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఎంపీలు పొరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇవి నరసింహారెడ్డి, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం..


ఇదిలా ఉండగా.. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సీఎం ఆమెకు ఘన నివాళి అర్పించారు. 80 ఏళ్ల క్రితమే సామాజిక అన్యాయం, దమనకాండకు వ్యతిరేకంగా స్వరం విప్పిన ధైర్యవంతురాలు ఐలమ్మ అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ఆమె పోరాటం శాశ్వత స్థానాన్ని సంపాదించిందని తెలిపారు. సమ్మక్క, సారలమ్మలతో పాటు చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహం రూపుదిద్దుకుందని ఆయన వివరించారు.

# బోధన్‌లో ఉగ్ర కలకలం..



నిజామాబాద్ సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) బోధన్‌లో ఉగ్రవాదుల కదలికలు కలకలం సృష్టించాయి. పట్టణంలో ఉగ్రవాది ఉంటున్నట్లు సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసులు దాడి చేసిన అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఉగ్రవాది పట్టణంలోని అనీసనగర్‌కు చెందిన డ్యానిష్ అనే వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అతడి నుంచి ఓ తుపాకీ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. డ్యానిష్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న సమయంలో కీలక విషయాలు బయటపడ్డాయని పోలీసులు వెల్లడించారు.డ్యానిష్‌కు ఐసిస్ ఉగ్రవాదులతో సంబంధాలు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఝార?ండ్‌లోని రాంచిలో బాంబు బ్లాస్టింగ్‌కు కుట్రలు పన్నుతున్నట్లు పేర్కొన్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు బోధన్‌లోని పలు చోట్ల తనిఖీలు నిర్వహించామని చెప్పారు. మరింత సమాచారం కోసం అతడిని విచారించాల్సి ఉందని ఢిల్లీ నిఘా వర్గాలు స్పష్టం చేశాయి. అయితే.. బోధన్‌లో డ్యానిష్ ఒక్కడే ఉన్నడా..? డ్యానిష్ ఒక్కడే ఉంటే తనకి చేతికి తుపాకీ ఎలా వచ్చింది...? ఝార?ండ్‌లాగానే.. తెలంగాణలో కూడా ఏమైనా బాంబు బ్లాస్టింగ్ ప్లాన్ చేశాడా..? రాష్ట్రంలో డ్యానిష్ లాంటి ఉగ్రవాదులు ఇంకా ఉన్నారా..? అనే సందేహాలు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తున్నాయి.

# బీజేపీ నేతలకు ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్



హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) బీజేపీ నేతలకు గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్ విసిరారు. తెలంగాణాలో ఇటీవల బీజేపీ కార్యవర్గం ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకు వస్తే.. తాను రాజకీయ సన్యాసం చేస్తానని ఆ పార్టీ నేతలకు ఎమ్మెలే రాజాసింగ్ సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లో గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు మంచి మనిషి అని.. కానీ ఆయన రబ్బర్ స్టాంప్ అంటూ పెదవి విరిచారు. బీజేపీలోని కొంత మంది వ్యక్తులు.. తనను లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీలో తప్పులు జరుగుతున్నాయని.. మరి ముఖ్యంగా కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు వివరించారు.ఇటీవల పార్టీ ఏర్పాటు చేసిన కమిటీలో 12 మంది వరకు సికింద్రాబాద్ పరిధిలోని వారికే పదవులు ఇచ్చారన్నారు. మరి జిల్లాలు, గ్రామీణ ప్రాంతంలోని కార్యకర్తల అవసరం మీకు లేదా? అంటూ బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ కమిటీని రామచందర్ రావు వేశారా? లేకుంటే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెబితే ఈ కమిటీ వేసారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఇక బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో తనకు మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. వాళ్లందరూ ఫోన్ చేసి.. గతంలో మీరు చెప్పిన మాటలు నిజమవుతున్నాయని అంటున్నారన్నారు. పార్టీని నాశనం చేస్తున్నారంటూ తెలంగాణలోని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ఇటీవల ఏర్పాటు చేసిన కమిటీపై సంతృప్తి ఉందా? అంటే లేదని ఎంపీలంతా చెబుతారన్నారు. దేశ రాజధాని ఢిల్లీ వెళ్లి.. దేశం గురించి తనకు మాట్లాడే అవకాశం తనకు వచ్చిందంటే.. అదంతా కార్యకర్తల వల్లనేనన్నారు. గతంలో మహిళ తనపై వ్యాఖ్యలు చేసిందని గుర్తు చేశారు. ఒకరిపై కామెంట్ చేసేటప్పుడు.. వాళ్ల గురించి తెలుసుకోవాలని సూచించారు. కమిటీలో నియమించిన అశోక్‌పై అవినీతి ఆరోపణలు ఉన్నాయంటూ.. అందుకు సంబంధించిన పలు అంశాలను ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. గతంలో రాంచందర్ రావు నివాసం వద్ద సైతం అశోక్ అవినీతిపై చర్చ జరిగిందని గుర్తు చేశారు. అయితే తాను గోషా మహల్ ప్రజల వల్లే మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. నాలుగో సారి సైతం ఎన్నికల బరిలో నిలిచిన..

2లో


# హరీష్ రావుతో కేటీఆర్ భేటీ



హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆ పార్టీ సీనియర్ నేత హరీష్ రావు నివాసానికి చేరుకున్నారు. ఫార్ములా ఈ కారు రేస్ కేసు నేపథ్యంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. ప్రభుత్వం దూకుడుగా ముందుకు వెళితే ఏం చేయాలనే దానిపై చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఫార్ములా ఈ రేసు కేసు లొట్టపీసు కేసు అంటోన్న కేటీఆర్.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకే కారు రేస్‌కు తానే చొరవ తీసుకున్నానన్నారు. ఒక్క రూపాయి కూడా ఇందులో అవినీతి జరగలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.కాగా, మాజీ మంత్రి కేటీఆర్ నిందితుడిగా ఉన్న ఫార్ములా-ఈ కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగిందని ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ ఖాతా నుంచి రూ.45 కోట్ల మేర నిధులు ఫార్ములా ఈ కారు రేస్‌లో భాగస్వాములైన కంపెనీకి బదిలీ చేయడం.. ఆ కంపెనీల నుంచి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో తిరిగి రూ. 44 కోట్ల నిధులు బీఆర్ఎస్‌కు రావడం స్పష్టంగా కనిపిస్తోందని ఏసీబీ అంచనాకు వచ్చింది. ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్ ఉండటం సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ కేసు విషయంలో ఎలా ముందుకు వెళ్లాలి అని హరీష్ రావుతో కేటీఆర్ భేటీ అయినట్లు తెలుస్తోంది.

# 13న ఇళయరాజాకు సన్మానం

చెన్నై సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు ఈ నెల 13న తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సన్మానించనుంది. 82 యేళ్ళ ఇళయరాజా పలు భారతీయ భాషల్లో అనేక చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. ఆయన చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో అగ్రనటులు రజనీకాంత్, కమల్ హాసన్ తదితరులు హాజరుకానున్నారు. వీరితో పాటు భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు కూడా పాల్గొనేలా ప్రభుత్వం ఆహ్వానాలు పంపనుంది. అయితే ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మాత్రం సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒక్క సినీ కార్యక్రమంలో కూడా పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో ఇళయరాజా గోల్డెన్ జూబ్లీ సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారా? లేదా? అన్నది సస్పెన్స్. నిజానికి ఇళయరాజా పుట్టిన రోజైన జూన్ 2న ఈ సన్మాన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని భావించారు.



# దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం...



నల్గొండ సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఇవాళ(బుధవారం) మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందని ఆరోపించారు.రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

# ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం సాధించారు. ఆయన ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి.

2లో

# బీజేపీ నేతలకు ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్

ప్రజల తనను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తాను ఫైటరనని.. రోడ్డు మీద ఉండి కొట్లాడతానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనుకునే వాళ్లలో తాను ఒకడినని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తుందంటే.. రాకుండా చేశారంటూ ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయ్యనని .. ఏం చేసుకుంటారో చేసుకోండంటూ బీజేపీ రాష్ట్ర నేతలను ఆయన సవాల్ విసిరారు. బీజేపీ కార్యకర్తల గొంతుగా తాను మాట్లాడుతానని.. రాజీనామా చేసిన రోజు కూడా ఇదే విషయం చెప్పానన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే.. తాను రాజీనామా ఇస్తానని స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లో కానీ.. గోషామహల్‌లో కానీ మళ్ళీ పోటీ చేద్దాం.. ఎవరు గెలుస్తారో చూద్దామంటూ సవాల్ విసిరారు. తన వెనుక ఎవ్వరు లేరని.. అప్పుడు ఇప్పుడు తాను ఒక్కడినేనన్నారు. యూపీ సీఎం యోగితోపాటు పలువురు తనకు ఫోన్ చేసి.. ఎందుకు రాజీనామా చేశావని అడిగారని.. మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచినా.. తనకు గుర్తింపు లేదని అందుకే ఆ బాధతో రాజీనామా చేశానని వారికి వివరించినట్లు చెప్పారు. అసలైన పార్టీ కార్యకర్తలకు పదవులు రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యకర్తలకు తన విన్నపం ఒక్కటేనన్నారు. ఎవ్వరు బాధపడొద్దు.. అందరికీ టైమ్ వస్తుందన్నారు. సమయం వచ్చినప్పుడు కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి.. తన బాధనంతా వారికి చెబుతానన్నారు. గతంలోనే కాదు.. నేడు కూడా తనది బీజేపీనే అని స్పష్టం చేశారు. బీజేపీ కోసం ప్రాణం ఇచ్చే వాళ్ళను పక్కన పెడుతున్నారంటూ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు.

భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ మరికొన్ని గంటల్లో రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.


# బాధిత కుటుంబాలను పరామార్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 10)** మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కనుకు యాగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్బంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బుధవారం మృతుడి చిత్రపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించారు. అలాగే ఫణిగిరి గ్రామా మాజీ ఉప సర్పంచ్ ఎర్ర నరేష్ తండ్రి ఎర్ర ఎల్లయ్య, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బట్టు నాగేష్ ఇటివల అనారోగ్యంతో మృతి చెందడంతో వారు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంకెపల్లి రఘునందర్‌రావు, కొమ్మినేని సతీష్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు, చిల్లర చంద్రమౌళి, మంచినీళ్ల మహేందర్, జంపాల రాజు, లాజర్, బిళ్ల సత్తిరెడ్డి, మహేష్, చిరంజీవి, తీగుళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తి దాయకం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా శివాజీ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. చిట్యాల చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని, భూస్వామ్య పెత్తందారుల విధానాలకు వీరోచితంగా పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మ అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, రాములు, పర్శ రాములు, ప్రతాప్, భీమేష్, హనుమంతు, తెలంగాణ ఈశ్వర రజక సంక్షేమ సంఘం (చందానగర్ శివాజీ నగర్) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 10)** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆద్వర్యంలో బుధవారం సూర్యాపేట%-%జనగాం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు కోట గోపి మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయాలని, నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, సీసీరోడ్లు నిర్మించాలన్నారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. వద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లకు దరఖాస్తు పెట్టుకున్న వారికి అందించాలని, యూరియా కొరతను నివారించి, రైతులకు సరిపడా యూరియా అందించాలని అన్నారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్న తహసీల్దార్ హరికిషోర్‌శర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల



కమిటీ సభ్యులు కడియం కుమార్, గుడిపూడి వెంకటేశ్వర్లు, కండే బిక్షం, దేవరకొండ వెంకన్న, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 10)** మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా షీటీం ఎస్ఐ నీలిమ అన్నారు. పోలీస్ ప్రజా భరోసా, ఆత్మహత్యల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని వర్ధమానుకోట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు బాలికల రక్షణ చట్టాలు, మహిళా భద్రత తదితర అంశాలపై అవగాన కల్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణలో జిల్లా షీ టీమ్స్ పటిష్టంగా పనిచేస్తున్నాయని, ఎవరైనా వేధింపులకు పాల్పడితే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అసాధారణ పరిస్థితుల్లో బాలికలకు, మహిళలకు మానసిక ధైర్యం చాలా విలువైందన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు బాలికలు దైర్యం కోల్పోయి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయవద్దని సూచించారు. బాలికలు దష్టి మరల్చకుండా దృఢ సంకల్పంతో లక్ష్యం వైపు సాగాలన్నారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సమస్యలకు కుంగిపోకుండా దృడ సంకల్పంతో లక్ష్యాలు సాధించడానికి ముందుకుసాగాలన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం వంటి సోషల్ మీడియాలో బాలికలు వ్యక్తిగత సమాచారం, ఫోటోలు పెట్టడం వల్ల సమస్యలు ఎదురవుతాయని వీటికి దూరంగా ఉండాలన్నారు. అనంతరం బాలికల రక్షణ చట్టాలు, కాన్ఫిడెంట్ బిల్డింగ్, మంచి అలవాట్ల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఐలయ్య, కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఎండీ శిరీన్, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సీఎంఆర్ గ్రూప్ తమ 41 వ షాపింగ్ మాల్?ను మియాపూర్ రోడ్ లో బుధవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రముఖ సినీ తార మృణాల్ ఠాకూర్ ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీఎంఆర్ చైర్మన్ మావూరి వెంకటరమణలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మియాపూర్ లో సీఎంఆర్ ప్రారంబించుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. సీఎంఆర్ ఫౌండర్ %ఉ% చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ 41వ సీఎంఆర్ షోరూమును మియాపూర్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్ని రకాల వేడుకలకు సీఎంఆర్ తగు విధంగా, అన్ని మోడల్స్ కుటుంబ మంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించడం సీఎంఆర్ ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై వేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సి.ఎం.ఆర్. అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,నాయకులు మాధవరం



జగదీశ్వర్ రావు, మాధవరం రామారావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,గంగాధర్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రచ్చ మల్లయ్య మృతదేహానికి నివాళులర్పించిన జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ రచ్చ ఎల్లప్పు వారి తండ్రి రచ్చ మల్లయ్య 74 సంవత్సరాలు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాం రెడ్డి తన నాయకులతో కార్యకర్తలతో మృతి చెందిన రచ్చ మల్లయ్య వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాం రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం పొందిన నాటి నుండి వారు విధులకు క్రమం తప్పకుండా కార్యాలయానికి వెళ్తూ దేవరుప్పుల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అటెండర్ గా పని చేస్తూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎవరు వచ్చిన అధికారులకు ప్రజలకు మంచి సహాయ సాహకారాలు అందించి ఎందరో మన్ననలు పొందిన వ్యక్తిఅని కొనియాడారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నర్సింహులు,మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్,మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, సీనియర్ నాయకులు కత్తుల సోమిరెడ్డి,కూతాటి నరసింహులు,మేకపోతుల రవి,నోముల వీరన్న,గడ్డం రాజు,వడ్లకొండ పద్మయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ హెచ్ ఓ రాజు





**పోచారం, సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో ఉన్న అన్నోజిగూడ యాదాద్రి పార్కులో 69 ఎస్ జి ఎఫ్ జోనల్ లెవెల్ టోర్నమెంట్ కం సెలక్షన్ కబడ్డీ అండర్ 14 అండర్ 17 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ , ఆర్గనైసర్ బై ఎస్ జి ఎఫ్ ఘట్కేసర్ జోన్.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు టీం రేవంతన్న సభ్యులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం ఐటీ కారుడా ఎస్ హెచ్ ఓ రాజు పాల్గొని పోటీలను ప్రారంభించారు.

అండర్ 14 అండర్ 17 భాష్యం గర్ల్స్ కబడ్డీ పోటీలలో 120 టీంలు పాల్గొన్నాయి, ఒక్క రోజులో పాల్గొన్న టీం ల ఆటల నైపుణ్యాన్ని బట్టి ఎంపిక చేయబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అన్నోజిగూడ గవర్నమెంట్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి, జోనల్ సెక్రెటరీ శ్రీరాములు, కబడ్డీ కోచ్ తిరుమల్ రెడ్డి, పోచారం ఎస్సై శివకృష్ణ, నాయకులు బద్దం నరసింహారెడ్డి, బాలగోని విజయ్ గౌడ్, క్రీడాకారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘట్కేసర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులు

**ఘట్కేసర్ సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ లో ఘట్కేసర్ ఉమ్మిడి మండలం రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఘట్కేసర్ ఉమ్మడి మండలంలో 1189 మంది రైతులకు రుణమాఫీ రాలేదని అది వచ్చేవరకు నిరాహార దీక్ష కొనసాగిస్తామని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం నుండి రావాల్సిన రైతు రుణమాఫీ రాక, రైతుబంధు పథకంరాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారిని ఆవేదన వ్యక్తం చేసారు.తెలంగాణ ప్రభుత్వం పై వ్యతిరేక నిదానాలు చేసిన రైతులు ఎలక్షన్స్ లో రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని వారు మండి పడుతున్నారు. ఘట్కేసర్ ఉమ్మడి మండలం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసేంతవరకు రిలే నిరాహార దీక్ష ఉపసంహరించుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# మహిళ గురుకుల కళాశాలలో అతిథి అధ్యాపక పోస్ట్ భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**ఘట్కేసర్ సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంకుషాపూర్ లో గల ప్రిన్సిటన్ ఇంజనీరింగ్ కళాశాలలో నడుస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ మరియు పీజి కళాశాలలో బుద్వేల్ లో స్టాటిస్టిక్స్ విభాగంలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్ట్ భర్తి కై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శారద తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు బుధవారం తేది: 11-09-2025 సాయంత్రం లోగా అప్లికేషన్ తో పాటు అన్ని సర్టిఫికెట్లు, జిరాక్సుల ప్రతులను సమర్పించాలని, గురువారం 12-09-2025 రోజు ఉదయం 10 గంటలకు రాత పరీక్ష తో పాటు డెమో నిర్వహిస్తామని, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని డాక్టర్ శారద తెలియజేశారు. ఈ సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకోగలరు.

# నారపల్లి లో కుక్కల బెడద గురించి వినతి పత్రం సమర్పించిన కాలనీవాసులు



**పోచారం సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలోని నారాపల్లి 14,15,16,17 వార్డులలో కుక్కలు బెడద ఎక్కువ అవ్వడం వలన, ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే పిల్లలు మహిళలు భయం భయంగా ఉన్నారని, చిన్నపిల్లలకు పాఠశాలలకు లేకపోతున్నారని, కుక్కల బెడద తట్టుకోలేకపోతున్నామని కాలనీవాసులు అందరు కలిసి కమిషనర్ కి కుక్కలు బెడద నుంచి కాపాడమని వినతి పత్రం సమర్పించడం జరిగింది.

పోచారం కమిషనర్ నిత్యానంద మాట్లాడుతూ నారపల్లి కాలనీ వాసులు ఇచ్చిన వినతిపత్రం లో కుక్కల బెడద గురించి తెలియజేశారు, త్వరలోనే కుక్కల నివారణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నారపల్లి 14 వార్డ్ దేశం వినయ్ కుమార్ గౌడ్, పల్లె బిక్షపతి గౌడ్, అన్వర్ అలీ ఖాన్, 15వ వార్డు నుంచి పింకీ సురేష్ గౌడ్, 16వ వార్డు నుంచి మహమ్మద్ రఫీక్, మెట్టుపల్లి వెంకటేష్, 17 వార్ నుంచి కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, బిజిలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనగాం రాజును హాస్పిటల్ లో పరామర్శించిన నల్ల శ్రీరాములు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి . తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదర్శాల మేరకు, దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామానికి చెందిన జనగాం రాజు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. బుధవారం విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు హాస్పిటల్ కి వెళ్లి జనగాం రాజును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో, వారితోపాటు యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి ముగుళ్ల హరీష్ , వాసర్ల అశోక్, అనగాని తిరుమలేష్, తదితరులు, పాల్గొన్నారు,

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నాయకులు

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మండల రజక సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణంలోని పూలే అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలమ్మ చిత్రపటానికి , వివిధ కులసంఘ నాయకులు, బీసీ సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సామాజిక ఉద్యమ నాయకులు, రజక సంఘం నాయకులు కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమకారులు మాట్లాడుతూ నిరంకుశత్వానికి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బడుగు బలహీన వర్గాల నాయకురాలు చాకలి ఐలమ్మ భూస్వామ్య దోపిడీదారులు 1940 సంవత్సరంలో 45 ఎకరాల భూమిని దొరల చేతుల్లో పెట్టుకొని అణగారిన వర్గాల బడుగు బలహీన వర్గాల ప్రజలను అనేక రకాల పనుల కోసం వెట్టిచాకిరి చేయించుకునేవారు ఎవరైతే వారి యొక్క పనులకు రాకపోతే వారి మీద అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసేవారు చాకలి ఐలమ్మ ఎవరి దగ్గర పెట్టి చాకిరి చేయకుండా ఎవరి దగ్గర గులంగిరి చేయకుండా వ్యవసాయ భూమిని కౌలు తీసుకొని వ్యవసాయాం చేస్తుంటే దాని చూసి ఓర్వలేక చాకలి ఐలమ్మ పై భూస్వామ్య పెత్తందారులు యొక్క అనుచరులు ఐలమ్మ వ్యవసాయం చేస్తున్నటువంటి దగ్గరికి వచ్చి పంటను గడికి పంపించాలి లేకపోతే మీ యొక్క కుటుంబాన్ని మిమ్ములను ఇబ్బందులకు గురి చేస్తామని చెప్పి వారిని బెదిరించడం జరిగిందని అన్నారు . భూమి మాది, పంట మాది, మీరెవరు అని కొంగు నడుము చుట్టుకొని కొడవలి చేత పట్టుకొని గర్జించిన వీరనారి చాకలి ఐలమ్మని అన్నారు. వారు జీవించి ఉన్నంతవరకు బడుగు బలహీన వర్గాల కోసం, అణగారిన వర్గాల పక్షాన నిత్యం పోరాడుతూ ఒక ధైర్యంగా నిలిచినటువంటి యోధురాలు సాకలి ఐలమ్మని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కారణం ,అదేవిధంగా ఈరోజు భూ సంస్కరణలు రావడానికి కారణం చాకలి ఐలమ్మ అని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఏదైనా జిల్లాకు ఐలమ్మ పేరు పెట్టాలని, వారి యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని, చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో రజక సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాస్, సామాజిక తెలంగాణ మాహాసభ రాష్ట్ర కన్వీనర్



కొత్త గట్టు మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, సామాజిక ఉద్యమకారులు కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి ప్రవీణ్, కడెం లింగయ్య, గిలకత్తుల రాము గౌడ్,ఎల్లంల యాదగిరి, చేను శ్రీనివాస్, వంగరి బ్రహ్మం, మల్కాపురి శ్రీకాంత్ గౌడ్, చింతకింది మురళి, చింతకింది సోమనారాయణ, సుంకరి కిరణ్, కుమార్ ముద్దంగుల యాదగిరి, గూడూరు వెంకన్న, కడారి లింగయ్య, శ్యామల రమేష్,సోమరాజు, చిర్ర బోయిన హనుమంతు, నాతి పరమేష్, కొండ సోమయ్య, పాలబిందెల శేఖర్, దయా యాదవ్, కొత్తగట్టు యాదగిరి, ఎర్ర గణేష్, జేరిపోతుల యాదగిరి, మిట్టపల్లి లక్ష్మి, యాదమ్మ, చిత్తలూరి సోమయ్య,మండల రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమన్న, వాడపల్లి సోమ నరసయ్య, పులిమాటి వెంకన్న, ఆమనగంటి సత్యనారాయణ నలుగురి రమేష్, పులిమామిడి బిక్షం, ఆమనగంటి నరసయ్య పులిమామిడి మల్లయ్య పులిమామిడి యాకయ్య, పులిమామిడి పరశురాములు, పులిమామిడి ఎల్లయ్య పులిమామిడి నరేష్, దామెర జల్లయ్య, పులిమామిడి వీరయ్య, ఆమనగంటి రాము, ఆమనగంటి కృష్ణ, మడి పెద్ది ఉప్పలయ్య, మడిపెద్ది యాకయ్య, మడిపెద్ది అంజయ్య, వడ్లకొండ కృష్ణ, చెరుకు నరసయ్య, దామెర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న అరుణ్ కుమార్ పటేల్



**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపు.3 బస్తి లో ఎస్.కె. షానూర్ అధ్వర్యంలో మౌలానా షరీఫ్ దర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో.హబ్సిగూడ డివిజన్ యూత్ అధ్యక్షులు వాసు, అస్లాం,ఇర్ఫాన్, పాషా,తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ 40వ వర్ధంతికి ఘనంగా నివాళులర్పించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## -చాకలి ఐలమ్మ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : కార్పొరేటర్ బన్నాల




**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ సాయుధ పోరాట వీరవాణిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల నుండి విముక్తి కోసం సాయుధ పోరాటంలో తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) తెలంగాణ ఆస్తిత్వానికి ప్రతిక తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనమని అన్నారు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కొండల్ రెడ్డి,జగన్, ముద్దం శ్రీనివాస్, అబ్బో బాయ్ , కోలూరి శ్యామ్,సదానంద్,లింగం,రాకేష్, రాజు,ప్రసాద్,కృష్ణ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

**తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి: కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తూ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బుధవారం తిరుమలగిరి పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ నగర్కు చెందిన టిఆర్ఎస్ కార్యకర్త ఊడుగు రాజు తండ్రి ఊడుగు అంజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా తిరుమలగిరి ప్రముఖ పాత్రికేయుడు వడ్లకొండ గంగాధర్ తండ్రి యాకయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని,బండ్లపల్లి గ్రామంలో భూపతి గణేష్ భార్య అరుణ ఇటీవల మరణించగా ఇరు కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ,"కార్యకర్తల త్యాగమే నాకు శక్తి..వారికి అండగా ఉండడం నా బాధ్యత" అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ రఘునందన్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,నరోత్తమ రెడ్డి,శోభన్ బాబు కందుకూరి బాబు,బింగి వెంకన్న,నానీ పట్టణంలోని పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## డివిజన్ లో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ కి మర్యాద పూర్వకంగా వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్




**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టాలని ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ ని మర్యాద పూర్వకంగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ వినతి పత్రంలో డివిజన్ సంబంధించి కృష్ణానగర్ కాలనీ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ నిర్మాణం, రాజీవ్ నగర్ యూత్ బిల్డింగ్ నిర్మాణం, కైలాసగిరి 30 ఫీట్ రోడ్డు నిర్మాణం మరియు లక్ష్మీ నగర్ కాలనీ స్మశాన వాటిక మరియు నోమ కళ్యాణమండపం పక్కనే ఉన్న గౌడ మరియు ఎస్సీ స్మశానవాటికలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని స్మశాన వాటికల ప్రహరీని పెంచుతూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

## జలమండలి సమస్యలపై కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ సమీక్ష

### ప్రారంభించిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన కార్పొరేటర్



**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** జలమండలి సమస్యలపై అధికారులతో కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు.నాచారం డివిజన్లో ఇప్పటికే సుమారు రెండు కోట్ల రూపాయల డ్రైనేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నిధులు మంజూరు చేయించడం జరిగింది. మంజూరైన పనులను ఇదివరకే ప్రారంభించడం జరిగిందని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి అయ్యేలా చూడాలని జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ కు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సూచించారు. కొత్తగా ఎనిమిది ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి శ్రీ రాఘవేంద్ర నగర్ లోని వీధి నెంబర్ 3, 5,7లలో కొత్త మంచినీటి పైప్లైన్ కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో దాదాపు కొత్తగా 80 శాతం డ్రైనేజీ, మంచినీటి పైపులైన్లు పూర్తి చేశామని మిగిలిన వాటిని అతి త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, భూపాల్ రెడ్డి, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి బహుమతి



**నమస్తే హైదరాబాద్ :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఈనెల 8 9 నిర్వహించిన అంతర్ జిల్లా కళాశాలల కబడ్డీ పోటీలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల డిగ్రీ విద్యార్థులు మొదటి బహుమతిని సాధించారు. మొత్తం 18 జట్లు పాల్గొన్న ఈ కబడ్డీ పోటీలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫైనల్లో ఎన్జీ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల జట్టుపై విజయం సాధించి మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. కబడ్డీలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి మేడం బుధ వారం కళాశాలలో అభి నందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.ఫ్రాన్సిస్, అధ్యా పకుడు ఎస్. ఎం. రఫీ, కబడ్డీ కోచ్ నామా నరసింహారావు విద్యార్థులు పాల్గొ న్నారు.

# గాంధీనగర్ లో డ్రైనేజీ సమస్యపై పర్యటించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్

### - ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి చొరవతో డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం





**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ గాంధీనగర్ లో డేనేజీ సమస్యపై గాంధీ నగర్ వాసులు రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సమస్యపై రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ గాంధీ నగర్ లో బుధవారం కాలనీ వాసులతో కలిసి పర్యటించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి అధికారులు సమస్య పరిష్కరించాలని చెప్పడం జరిగింది. వాటర్ వర్క్స్ డీజీఎం రజినీకాంత్ రెడ్డి తన సిబ్బందితో గాంధీనగర్ లో పర్యటించి ఉన్న డేనేజీ సమస్య శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి గాంధీనగర్ అధ్యక్షులు మొగిలి లింగం, బిక్షపతి జాంగిర్ భాయ్, అశోక్, నరేష్, మహారాజ్, చందు నాయక్, అబ్దుల్ చికెన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ కు ఘన నివాళి

**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు సౌడారం సుభద్రమ్మ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ రింగ్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద వీర తెలంగాణ యోధురాలు చాకలి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధానకార్యదర్శి,జ్యోతి ఉపేందర్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ఉపేందర్ మాట్లాడుతూరజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి ఎర్ర జెండా పట్టి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచారని గుర్తుచేశారు. తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ఒక మహోన్నతమైన స్థానాన్ని సంపాదించారని ఆమె పోరాట స్ఫూర్తి, ధైర్యం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో,జిల్లా ఉపాధ్యక్షురాలు,రాగాల లక్ష్మి, కోశాధికారి,సట్టు రవి, జిల్లా కమిటీ సభ్యులు, మామిడాల ఉమ, కే. రాంబాబు,పి సారయ్య, ఏ లింగం, కే సోమయ్య, కే మహేందర్, ఏ సత్తయ్య,ఫైళ్ళ నరసింహ, ఏ స్వామి, ఎస్ సుభద్ర,కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక ఐలమ్మ

### ౧- మహాత్మా జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు, రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్





**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని మహాత్మా జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు, రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ అన్నారు. రామంతపూర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తొలి భూ పోరాటానికి నాంది పలికిన సాహస వనిత అన్నారు. రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి ఎర్ర జెండా పట్టి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు.తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ ఒక మహోన్నతమైన స్థానాన్ని సంపాదించారని ఆమె పోరాట స్ఫూర్తి, ధైర్యం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, పూనంధుర్వే, ఎస్. మల్లేష్ యాదవ్, అలివేలు మంగ, బి. నరసింహ, కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడాలి

### సి పి ఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆమె చిత్రపటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్ట చాకిరి విముక్తి కోసం ఇస్నునూరు రామచంద్రారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా నిప్పు కనుక గా పోరాడిన వ్యక్తి ఐలమ్మని ఆయన కొనియాడారు కానీ ఈరోజు దేశ స్వాతంత్ర ఉద్యమంలో కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో కానీ పాత్రలేని పార్టీలు ఈరోజు తెలంగాణ సాయుధ పోరాటాన్ని రెండు మతాల పోరాటాలుగా చిత్రీకరించడాన్ని అబద్ధాలు ప్రచారం చేయడంలో గాని బిజెపి ముందుందని అంతేకాకుండా తన మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ విష ప్రచారం చేస్తుందని ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు

తెలంగాణ సాయుధ పోరాటంలో కులాలకు మతాలకు అతీతంగా బందగి శోబుల్లాఖాన్ తదితరు ముస్లిం యువకులు నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాటి యూనియన్ ప్రభుత్వం పంపించిన రజాకార్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడి అమరులైన వారి యొక్క పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు తెలంగాణ సాయుధ పోరాటంలో నీ బాంచన్ కాల్ మొక్త అన్నటువంటి దేశ్ముక్కులను జాగీర్దార్లను దొరలను వ్యతిరేకించి అశేష సామాన్య ప్రజానికం పోరాటంలో పాల్గొని నాలుగు వేల మంది అమరులైన చరిత్ర 12 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర తెలంగాణ





సాయుధ పోరాటానికి ఎర్ర జెండాకు ఉందని ఆయన అన్నారు అవకాశవాదంతో కొన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని త్యాగాలు చేసిన వీరులను కులాల పేరిట మతాల పేరిట వాడుకుని గడుపుకోవాలని చూస్తున్నాడని ఆయన వాపోయారు తెలంగాణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని నిజాలను అర్థం చేసుకుంటారని ఇప్పుడున్న తరాలు ఎర్రజెండా నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను అర్థం చేసుకొని కొంతమంది తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న వారికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో బిజెపి మతోన్మాద పార్టీని ఎండగట్టాలని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజాధనమూర్తి సిపిఎం నాయకులు మల్లారెడ్డి మాతంగి ఏసురత్నం పొదిల అంజి భోగాల రాఘవరెడ్డి కొండ శీను ధీరావత్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన తెగువ వీరత్వం తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక

- ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి
- రామాంతపూర్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపిఆర్





**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతిని పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని, తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగి రెడ్డీ ,తోఫిక్ ,సుధాకర్ రెడ్డి ,రఫిక్, శ్రీకాంత్ యాదవ్,జలీల్ పాష,గరిక సుధాకర్,కంది శ్రవణ్ రెడ్డి,భాస్కర్ గంగపుత్ర,సంధ్య రాణిగారు,దానయ్య, కృష్ణ, జిత్తు,మొగిలిలింగం, సత్యనారాయణ, అరుణ్ సాయి, విజయ్ కుమార్, శీను, భీమేష్, బిక్షపతి,గడ్డం లక్ష్మారెడ్డి,ఉపేందర్ రెడ్డి,రాజి రెడ్డి, పూస సత్తాన్న,విజయ్, ముత్యాల బాబు, కె స్వామి, జి స్వామి,సందీప్, భాస్కర్,షకీల్, సుధాకర్,సతీష్ గౌడ్, శగ శ్రీధర్, పెంటయ్య రాజ మల్లు, చెంచులు, వెంకటేశ్వరరావు, మల్లేష్,సచిన్,బుల్లెట్ అశోక్, అశోక్, వినేష్, మంగ శోభ,గాయత్రి,శ్రీలత తదితరులుపాల్గొన్నారు.

# ముస్తాక్ బాయ్ కి శుభాకాంక్షల వెల్లువ



**మేడిపల్లి,నమస్తే హైదరాబాద్:**పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి లో బావర్చి హోటల్ యజమాని ముస్తాక్ బాయ్ ని దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గద్దల రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో గ్యార వెంకటేష్, ఘట్కేసర్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగులపల్లి శ్రీనివాస్, అడ్వకేట్ ప్రదీప్ పాల్గొన్నారు.

# కులాల,పార్టీలకు అతీతంగా అతిత్వరలో మల్లాపూర్ లో చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ : నెమలి అనిల్ కుమార్

- మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ





**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం బుధవారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు,వివిధ పార్టీ నాయకులు పాల్గొని ఐలమ్మ ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న మహనీయుల విగ్రహాల గుట్ట మీద త్వరలో ఏర్పాటు చేసే చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ పార్టీలకు కులాలకు అతీతంగా మల్లాపూర్ లో విగ్రహం ఏర్పాటు చేసి త్వరలోనే ఆవిష్కరిస్తామని తెలిపారు. చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు అన్ని పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# పీర్జాదిగూడలో అంగరంగ వైభవంగా గణేష్ శోభయాత్ర..



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కమలానగర్ కాలనీలో యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన శోభయాత్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. డప్పు చప్పులు, మంగళ వాయిద్యాలతో, ఊరంతా ఉత్సాహంగా పాల్గొని కన్నుల పండుగ వాతావరణాన్ని సృష్టించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై, లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి స్వయంగా బహుమతులు అందజేశారు.

68 కిలోల లడ్డూను రూ.1,10,000కి జక్క వెంకట్ రెడ్డి కైవసం చేసుకోగా,

చిన్న లడ్డూను రూ.60,000కి పబ్బతి సాయిరాం సొంతం చేసుకున్నారు.

శాలువాను రూ.20,000కి చిందం రామస్వామి తీసుకున్నారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బోయిన్పల్లి దగడు సాయి, వెంకన్న గౌడ్, శ్యామల సాయిలు, నర్సింహా, ఆంజనేయులు, కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు, యువత కమిటీ సభ్యులు, స్థానిక వాసులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మందసంజీవరెడ్డి జన్మదిన వేడుకలు





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, ఘట్కేసర్ మాజీ జెడ్పిటిసి మంద సంజీవ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఉత్సాహంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మైనారిటి నాయకులు అబ్దుల్ అలీం, మొహమ్మద్ తాజుద్దీన్, అలీ, పాషా, ఖలీల్, వహీద్, అబ్దుల్ హమీద్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

నాయకులు మాట్లాడుతూ%ౌ%మంద సంజీవ రెడ్డి ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడే నాయకుడని బోడుప్పల్ మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.

# ఎస్ఎల్బీసీని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం




**నమస్తే హైదరాబాద్):**అందుకు తగ్గట్టుగా రూట్ మ్యాప్ రూపొందించాం.
ఎస్ఎల్బీసీతో ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం.
ఈ ప్రాజెక్టు ద్వారా 4 లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందిస్తాం.
డిండి లిఫ్ట్ ను పూర్తి చేసి 3.61 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం.
ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలో
నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు.

# అనంతపురం సభలో సందడి



తెలుగుదేశం పార్టీ బుధవారం అనంతపురంలో నిర్వహించిన సభలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆపార్టీ ప్రజాప్రతినిధులు, కీలక నేతలు అంతా పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో పలువురు సందడిగా గడిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 15 నెలల కాలంలోనే అమలు చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని సూపర్ సిక్స్-సూపర్ హిట్ పేరుతో కూటమి ప్రభుత్వం అనంతపురంలో భారీ బహిరంగ సభను నిర్వహించింది. రాయలసీమ ప్రాంతం నుంచి లక్షలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలతో సభ విజయవంతమైంది. కాగా సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్తో పాటు కూటమిలోని మూడు పార్టీల ముఖ్యనేతలు పాల్గొన్నారు. కాగా అధిష్ఠానం ఆదేశాలతో ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్చార్జిలు ఇతర ముఖ్యనేతలు ఆ సభకు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి... 9 మందిని అదుపులోకి తీసుకున్న...వారి వద్ద నుండి తొమ్మిది సెల్ ఫోన్లు భారీ నగదు స్వాధీనం....




**నమస్తే హైదరాబాద్ :** బుధవారం తెల్లవారుజామున యాదాద్రి హెూమ్స్ లో పేకాట ఆడుతున్నారని సమాచారం తో ఎస్సై-రెండవ రాజశేఖర్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో 9 మంది పేకాటరాయులను 1) నరేష్,2) అజయ్,3)సంతు యాదవ్,4)విక్కీ,5)శ్రీను,6)అఖిల్ గౌడ్,7)సుమంత్ గౌడ్,8)శశాంక్,9)కృష్ణ రెడ్డి లను పట్టుకుని వారి వద్ద నుండి నగదు 1,44,458/- రూపాయలు మరియు 9 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగినది, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

## విప్లవ నారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవన్ లో తెలంగాణ సాయుధ పోరాట విప్లవనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా %ూ౯ఖీ% చిలుకూరు మండల అధ్యక్షులు అనంతుల రాము చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన అసమాన పోరాటాలు నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని విసునూరు రామచంద్రారెడ్డి, చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ఆనాడు సంఘం ఇచ్చిన పిలుపును అందుకొని చేసిన పోరాట ఫలితంగా కౌలు రైతాంగానికి ఎంతో లాభం చేకూరిందని ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం వల్ల పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర సాయిధ పోరాట యోధులదని, కానీ నేడు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రజలందరూ తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మాజీ సర్పంచ్ సుల్తాన్ వెంకటేశ్వర్లు,దొడ్డ ఆదినారాయణ, షేక్ నిజాముద్దీన్,వినకల్లు అశోక్ కుమార్, మద్ది రమేష్ రెడ్డి, వల్లపుదాసు వరుణ, తదితరులు పాల్గొన్నారు.

## కలకొండ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం...
## సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు....



**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా కలకొండ గ్రామం. గత కొన్ని నెలలుగా గ్రామ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకే సీసీ కెమెరాలు. దేవాలయాలు. రోడ్లు. ఊరి చివర మరియు ఊర్లో ఉండే ప్రధాన చౌరస్తాలో సూచిక బోర్డ్స్. గ్రామంలో లైట్స్. వంటి ఎన్నో కార్యక్రమాలు చేయడంతో పాటు ప్రస్తుతం వినాయక చవితి పండుగ కూడా వినాయకులను గ్రామంలో భారీ ఎత్తున ఇప్పించడం జరిగింది. బోనాల సమయంలో కూడా సొంత నిధులు ఇవ్వడం జరిగింది. ఏది ఏమైనా గ్రామం అభివృద్ధి కోసం నా వంతుగా నేను సాయం చేస్తున్నాను అంటూ అందులో భాగంగానే ఈరోజు కూడా డోజర్ తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముండ్ల పొదలను తొలగించడంతోపాటు రోడ్డు ఇరుకుగా ఉన్నందున విశాలంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నా వంతుగా నేను సొంత నిధులు ఇవ్వడంతో పాటు గ్రామస్తుల సహకారం కూడా ఎంతో ఉందని గ్రామ సహకారంతోనే నేను ముందుకు వెళ్లడం జరుగుతుంది. పార్టీలతో సంబంధం లేకుండా నేను నా వంతుగా నా గ్రామ అభివృద్ధికి నేను ముందుంటాను నాకు గ్రామస్తుల సహాయం సహకారాలు చాలా ఉన్నాయి అంటూ అందరం కలిసి మా గ్రామ అభివృద్ధి చేసుకొని ఉత్తమ గ్రామ పంచాయతీగా రాష్ట్రంలోనే ఒక గుర్తింపు తెచ్చే విధంగా మేము ముందుకు వెళు ్తన్నామని చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు

## చిట్యాల ఐలమ్మ వర్ధంతి

**నమస్తే హైదరాబాద్ :** సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చి నాంది పలికిన వీరనారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిత్రం నరేష్, బాలరాజు, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు

# రైతులపై మొండి వైఖరి చూపెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.

**రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది.**

**వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.**

**కౌలు రైతులను గుర్తించి కౌలు రైతులకే నష్టపరిహారం చెల్లించాలి.**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ.**



**నమస్తే హైదరాబాద్ :** రైతులపై మొండి వైఖరి చూపెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. బుధవారం బొల్లు ప్రసాద్ నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మనదేశంలో 1040 మిలియన్ల హెక్టార్ల భూమికి 300 20 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయి. వీటిని కేంద్ర పాలకులు ఉత్పత్తి చేయటానికి సంబంధిత చర్యలు తీసుకోకపోగా ఇతర దేశాల నుండి 70, 80% దిగుమతి చేసుకొని రైతులకు అందించాలి అన్న ఆలోచన కొనసాగిస్తున్నారు. ఇది ఆచరణలో రైతులకు అవసరమైన ఎరువులు అందకపోగా యూరియా కొరత విపరీతంగా పెరిగిపోయింది సబ్సిడీలు కూడా ఎరువులపై ఇవ్వటానికి కేంద్ర పాలకుల సిద్ధంగా లేరు అని అన్నారు. ఉన్న సబ్సిడీలను కూడా ఎత్తివేశారు దేశ వ్యవసాయం కు అవసరమైన ఎరువుల ఉత్పత్తికి నికరమైన చర్యలు భవిష్యత్తులో తీసుకోవడం ద్వారానే దేశ రైతాంగానికి అవసరమైన ఎరువులను సరఫరా చేయగలగటానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ సీజన్ లో కూడా యూరియా నా నానో యూరియా నా అందుబాటులోకి తీసుకురావటానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నికరమైన చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. ముందస్తు చూపుతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని బాగు చేసుకోగలిగి ఉత్పత్తి చేసుకోగలిగితే ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదు, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద చేస్తున్నటువంటి ఒత్తిడిని మరింత తీవ్రతరం చేసి కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన పూర్తిస్థాయి కోటాను పొందటానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలను ఉధృతం చేయాలి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తాం అని అన్నారు. వ్యవసాయ అధికారులపై ప్రభుత్వ అధికారులపై ఎక్కడికక్కడ రైతులు అందరూ కలిసి ఒత్తిడి తీసుకురావడం ద్వారా యూరియాను పొందటానికి సిద్ధం కావాలని కూడా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోరింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కవులు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, మాతంగి ప్రసాద్, వంగూరి యేసుపాదం, మాతంగి రమేష్, కమతం కుటుంబరావు, కమతం సైదయ్య, ఎర్ర సురేష్, కొల్లు శ్రీనివాసరావు, కనగాల పూర్ణయ్య, బొమ్మకంటి లక్ష్మీనరసు, గోనెల నాగభూషణం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యం స్నేహ నిరతికి నిదర్శనం మొహమ్మద్ ప్రవక్త...



**కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున...**

**కల్వకుర్తిలో ఘనంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు...**

**మొహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా 5 వేల మందికి అన్నదానం...**

**నమస్తే హైదరాబాద్ :** ఐక్యమత్యం స్నేహ నిరతికి మొహమ్మద్ ప్రవక్త నిదర్శనమని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున అన్నారు. బుధవారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని అల్విజాన్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని అల్విజాన్ మస్జిద్ లో ముస్లీం యువకులు ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించి పట్టణ ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో భారీ ర్యాలీ కొనసాగింది.ఈ ఊరేగింపులో వేలాది మంది ముస్లీం సోదరులు పాల్గొన్నారు. అనంతరం మొహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు పురస్కరించుకొని ఆవాస్ కమిటీ లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం,ఎడ్మ సత్యం, లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో ఆరోగ్యవంతంగా ఉన్న 63 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకను పురస్కరించుకొని అల్విజాన్ మస్జిద్ కమిటీ, ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గంలో పయనించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. రక్త దానం ద్వారా సమాజానికి అండగా నిలవాలని ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడానికి మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజా సేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ అనునిత్యం నిర్వాహకులకు తోడ్పాటునందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 5000 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తాహేర్అలీ,అఖిల్, మహమూద్,రఫీ,బురాన్, గౌస్,లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు మాధవరెడ్డి,కృష్ణదేవ,కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షాహెద్,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఆవాస్ కమిటీ జిల్లా కన్వీనర్ సలీం,నాయకులు మక్బూల్, ఇంతియాజ్ ఖాన్,అంజద్ ఖాన్,ఖాదర్,సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా స్టాక్ పాయింట్ అయిన మాచన్ పల్లి రైతు వేదికను సందర్శించిన జిల్లా ఎస్పీ..





**నమస్తే హైదరాబాద్ :** యూరియా స్టాక్ పాయింట్గా ఉన్న మాచన్ పల్లి రైతు వేదికను బుధవారం జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ప్రత్యక్షంగా సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ జానకి ఐపిఎస్ మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా అక్రమ రవాణా లేదా నిల్వ చేసే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు నేరుగా అధికారులను సంప్రదించి తమ అవసరాలను తెలియజేయాలని, రైతులు ఎవ్వరు కూడా అనవసరంగా దళారులను మధ్యవర్తులను నమ్మవద్దని మహబూబ్ నగర్ జిల్లా జానకి ఎస్పీ పేర్కొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**నమస్తే హైదరాబాద్ :** మన భారత ప్రధాన మంత్రి జి.ఎస్. టి. పన్నులు భారీగా తగ్గించినందుకు నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి గౌ. శ్రీ. నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు మండల ఇంచార్జి గోలి మధుసూదన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్ లు పాల్గొని జి.యస్.టి. వస్తు సేవల పన్ను 18 శాతం నుండి 0 శాతం వరకు వివిధ రకాల వస్తువులపై భారీగా తగ్గియ్యడంతో ధరలు భారీగా తగ్గి మధ్యతరగతి సామాన్యులకు ధరలు అందుబాటులోకి వస్తాయని తద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగడంతో పాటు వస్తు ఉత్పత్తి పెరుగుతుందని,ఈ నెల 22 వ తేదీ నుండి తగ్గిన ధరలు అందుబాటులోకి వస్తాయని, మోడీ పేద మధ్యతరగతి ప్రజలకు దసరా బతుకమ్మ పండుగా సంబరాలు తెచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, జిల్లా నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొత్తపల్లి ప్రమోద్, మండల ప్రధాన కార్యదర్శిలు బాకీ నర్సింహా,సూరికంటి వెంకట్ రెడ్డి,పగిల్ల వెంకన్న, ఉపాధ్యక్షులు రేగట్టే రూక్న గౌడ్,చింతపల్లి వెంకన్న,మండల కార్యదర్శి ,కురుపాటి వరప్రసాద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్యం ఉపాధిలో భాగంగా మరో ముందడుగు...




**నమస్తే హైదరాబాద్ :** కల్వకుర్తి నియోజకవర్గంలోని జర్నలిస్టు మిత్రుల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నారు.ఆమనగల్,కడ్తల్,తలకొండపల్లి,మాడుగుల మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి ఒక్కరు .శనివారం, 13 సెప్టెంబర్ 2025.ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు స్థలం.ఆమనగల్ -ఐక్యత ఫౌండేషన్

### జర్నలిస్టుల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం..
### సుంకిరెడ్డి - హెల్త్ క్యాంప్...
### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు... టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కార్యాలయం.కల్వకుర్తి, వెల్దండ,చారకొండ,మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ.ఆదివారం, 14 సెప్టెంబర్ 2025.ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు.స్థలం:-
కల్వకుర్తి - ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం.ఆరోగ్య శిబిరంలో అందించే సేవలు:- ఉచిత వైద్యుల కన్సల్టేషన్
డయాగ్నస్టిక్ పరీక్షలు
ఆరోగ్యంపై అవగాహన
మా ప్రధాన దృష్టి:- వ్యాధి నివారణ సంరక్షణ
ముందస్తుగా వ్యాధులను గుర్తించడం
ఆరోగ్యంపై అవగాహన కల్పించడం. సమాజానికి సమాచారం చేరవేసే జర్నలిస్టు మిత్రులు,తమ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది..
వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని. విద్యా వైద్యం ఉపాధిలో భాగంగా. జర్నలిస్టు కుటుంబాన్ని కాపాడవలసిన బాధ్యత కూడా నాకు నా ఫౌండేషన్ ఉంది. పార్టీలకు మరియు ఇతరులతో నాకు సంబంధం లేకుండా నేను నా వంతుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంలో భాగంగానే జర్నలిస్టులకు కూడా నా వంతుగా నేను వారి కుటుంబానికి వారికి అండగా ఉంటూ ఇలా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యూనియన్లకు అతీతంగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు వచ్చి కుటుంబ సమేతంగా హెల్త్ క్యాంపులో పాల్గొనవలసిందిగా మనసారా వారందరినీ స్వాగతిస్తున్నాను. ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ ఎంతో కష్టపడి వార్తలు సేకరించి ప్రజలకు ఉన్నది ఉన్నట్లుగా చూయిస్తూ ప్రతి ఉదయం ఒక కొత్తదనంతో వార్తలను పరిచయం చేస్తున్న ప్రతి జర్నలిస్టుకు హృదయపూర్వకంగా ఈ హెల్త్ క్యాంపుకు వచ్చి కుటుంబ సమేతంగా ఈ క్యాంపు వినియోగించుకోవాలని నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టును పేరుపేరునా ఆహ్వానిస్తున్నాను. ఈ కార్యక్రమము పార్టీలకు అతీతంగా అందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# విప్లవనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి




**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట విప్లవనారి చాకలి ఐలమ్మకు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం వివిధ ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల జిల్లా అధ్యక్షుడు రాపోల్ నవీన్ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు చిలక రాజు శ్రీను, బీసీ జేఏసీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ నేరేడుచర్ల గ్రంధాలయం మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ మరియు పిల్లలమర్రి పుల్లారావు, మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన అసమాన పోరాటాలు నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని విసునూరు రామచంద్రారెడ్డి చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ఆనాడు సంఘం ఇచ్చిన పిలుపును అందుకొని చేసిన పోరాట ఫలితంగా కౌలు రైతాంగానికి ఎంతో లాభం చేకూరుందని ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం వల్ల పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర సాయుధ పోరాటయోధులదని కానీ నేడు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రజలందరూ గమనంలో ఉంచుకోవాలని, నేడు యూరియా సరఫరా చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తప్పించుకుని తిరుగుతోందని, సరఫరా చేయటం చేతకాని వారికి కేంద్రంలో అధికారులు ఉండడం అవసరమా అని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు యల్లబోయిన సింహాద్రి కొదమగుండ్ల నగేష్, ఇంజమూరి వెంకటయ్య, నాగేందర్, అమరార పున్నయ్య, బత్తిని శ్రీనివాస్, తక్కెళ్ళ నాగార్జున, జిలకర రామస్వామి, వల్లం కొండ హరిబాబు, పిల్లుట్ల వెంకన్న, పరికె భరత్, ఏసుమల్ల సతిస్,జంపాల వెంకన్న పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్,షి టీమ్స్, ఆత్మ రక్షణపై అనగహన

## నడిగూడెం పోలీస్ స్టేషన్ పరిధి.

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీస్ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో, మునగాల సర్కిల్ సీ ఐ రామకృష్ణ రెడ్డి సూచనల మేరకు కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్, నడిగూడెం ఎస్ ఐ అజయ్ కుమార్ సహకారంతో మండల పరిధిలో గల తెలంగాణ రాష్ట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల నందు "పోలీస్ ప్రజా భరోసా" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.
ఇట్టి కార్యక్రమంలో సి ఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.
ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు ఉందన్నారు.
మహిళలను గౌరవించాలి, మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను, పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 8712686056 కి ఫిర్యాదు చేయవచ్చు కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుంది.
మహిళల, విద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి, లక్ష్యం కోసం కృషి చేయాలని తెలిపినారు.
యువత ఒక్కసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే విషయంలో, పాస్ పోర్ట్, విసా పొందే విషయంలో పోలీసు అనుమతులు ఇవ్వబడవు, సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.
ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి, లాటరీ వచ్చినది, తక్కువ వడ్డీ లోన్ లు ఇస్తాము, డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తాము, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుంది ఇలాంటివి ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవద్దు.
బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దు, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దు. అశ్లీలపు వీడియో కాల్స్ మాట్లడి ప్రాణల మీదకు తెచ్చుకోవద్దన్నారు.
రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి, మద్యం తాగి వాహనాలు నడపవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు.
గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు, డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
పేకాట, బెట్టింగ్ లాంటి, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు. వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలి.
శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు.




కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థులు సమస్యలు ఉంటే అధ్యాపకుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక దైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సి బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురు కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కొరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వాణి, షి టీం మహిళ హెడ్ కానిస్టేబుల్ కవిత,సాయిజ్యోతి, కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, నడిగూడెం పోలీస్ స్టేషన్ సిబ్బంది నరేష్ మరియు జానీ పాషా, ఉపాధ్యాయనిలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కనిగిరిలో సూపర్ హిట్ సంబరాలు..!

**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి, సెప్టెంబరు 10 'సూపర్‌సిక్స్ - సూపర్‌హిట్' సంబరాలు కనిగిరిలో టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక అమరావతి ప్రాంగణంలో తెలుగు మహిళలు వినూత్నంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రకాల రంగుల ముగ్గులతో ప్రాంగణంలో 6 అంకెను వేసి బాబు సూపర్ అంటూ తీర్చిదిద్దిన లోగో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాల్గొన్న తెలుగు మహిళలు కరణం అరుణ, షేక్ వాజిదా బేగంలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు ఒక్కొక్కటిగా నెరవేర్చారన్నారు. వాటిల్లో ప్రధానంగా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, స్త్రీశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం ద్వారా బిడ్డల చదువులకు నగదు జమ, అన్నదాత సుఖీభవ ఉన్నాయన్నారు. చంద్రబాబు అడుగు జాడల్లోనే కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టడంతోపాటు ఏడాదిలోనే ఎంతో అభివృద్ధి చేసి చూపించారన్నారు. ప్రాంగణంలో మహిళలు, టీడీపీ నేతలు పెద్దఎత్తున పాల్గొని సూపర్‌సిక్స్ పథకాల వివరాలను తెలియచేస్తూ, ప్లకార్డులను ప్రదర్శిస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు తులసి, స్వప్న, దొరసాని, ధనలక్ష్మి, నారాయణమ్మ, నీరజ, లక్ష్మీ, పార్వతి పాల్గొన్నారు.




# ఏపీలోని ఈ జిల్లాలకు భారీ రెయిన్ అలెర్ట్.. పిడుగులు కూడా..

దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో సముద్ర మట్టానికి సగటున 3.1 కి.మీ ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గురువారం (11-09-25) అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో వోనస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం సాయంత్రం 5 గంటల నాటికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 61మిమీ, యలమంచిలిలో 60.2మిమీ, తూర్పుగోదావరి జిల్లా పైడిమెట్టలో 49.5మిమీ, నంద్యాల జిల్లా ముత్యాలపాడులో 49మిమీ, అనకాపల్లి జిల్లా చోడవరంలో 48.2మిమీ వర్షపాతం నమోదైందన్నారు.

# మా టీం ద్వారా పేద ప్రజలకు సహాయం అందిస్తూన్న అందరికి ధన్యవాదాలు

మా టీం ద్వారా పేద ప్రజలకు సహాయం అందిస్తూన్న అందరికి ధన్యవాదాలు తెలియ చేసిన మేము సైతం మీకోసం మేమున్నాం టీం మేము సైతం మీకోసం టీం లీడర్ మొవ్వ ఫణింద్ర ఆధ్వర్యంలో ఘనంగా నడిపిస్తూ ముందుకు సాగుతున్న విషయం తెలిసి గవర్నమెంటు అధికారులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, లాయర్లు, భాదితులకి బాసటగా నిలిచి నేడు దివ్యాంగులకు మరియు రోడ్డు ప్రమాద బాధిత పది కుటుంబాలకు పలువురు దాతల సహాయ సహకారాలతో నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో హైవే ఆర్.ఐ. గూడపాటి భాను ప్రసాద్ తన మనవరాలు పాశర్ల మిహిర పేరున ఈ నెల నుంచి ప్రతినెల రెండు కుటుంబాలను దత్తత తీసు కొన్నారు వారికి నిత్యవసర సరుకులును ప్రతినెల అందిస్తానని తెలిపారు. అలాగే కైకలూరులో ప్రముఖ న్యాయవాది పిచికల పవన్ కాంత్ పాల్గొని ఒక కుటుంబానికి తన వంతుగా నిత్యవసర సరుకులును అందించి ప్రతినెలా అందిస్తానని చెప్పారు. ఏలూరు జిల్లా బిజెపి నాయకులు కోటప్రోలు కృష్ణ పాల్గొని తన తండ్రి దివంగత కోటప్రోలు పూర్ణ చంద్రరావు పేరుమీద ఒక్కకుటుంబాన్ని దత్తత తీసుకున్నారు ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులుని అందించారు.అలాగే ముదినేపల్లిలో సబ్ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బీ.వీ. వీరభద్రరావు పాల్గొని తన వంతుగా ఒక కుటుంబానికి నిత్యవసరకులు అందించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. వీరభద్రరావు మాట్లాడుతూ ఈ రోజుల్లో తన స్వార్థం తను



చూసుకోకుండా ఎదుటివారి కష్టాలను తమ కష్టాలుగా భావించి మేము సైతం మీకోసం మేమున్నాం టీం మొవ్వ పణీంద్ర ,సభ్యులు ముందుకు రావడం అభినందించ దగ్గ విషయం అన్నారు.


# సినిమా



## చిక్కుల్లో హీరోయిన్ నయనతార.. హైకోర్టుకు నోటీసులు..

హీరోయిన్ నయనతార చిక్కుల్లో పడింది. తన డాక్యుమెంటరీ నయనతార : బియాండ్ ది ఫెయిరీటేల్ డాక్యుమెంటరీ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫిక్స్ లో విడుదలైన విషయం తెలిసిందే. అయితే ఆ డాక్యుమెంటరీలో నిర్మాతల అనుమతి లేకుండానే చంద్రముఖి సినిమా క్లిప్ వినియోగించడంపై హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ విషయంపై నయనతార, నెట్ఫ్లిక్స్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 6 లోపు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఈ డాక్యుమెంటరీని డార్క్ స్టూడియో నిర్మించింది. ఇది నవంబర్ 2024లో నెట్ఫ్లిక్స్ ఓటీటీ ప్లాట్ ఫామ్ లో స్ట్రీమింగ్ అవుతుంది.నటుడు ధనుష్ తరపున మద్రాస్ హైకోర్టులో కేసు దాఖలు చేశారు. నానుమ్ రౌడీటన్ తన వండర్‌బార్ నిర్మాణ సంస్థ అనుమతి లేకుండా ఈ చిత్రంలోని ఫుటేజ్‌లను ఉపయోగించారని ఆరోపిస్తూ కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ కేసు ఇంకా పెండింగ్ లోనే ఉంది. ఈ చిత్రం కాపీరైట్‌ను కలిగి ఉన్న %బ్యా% ఇంటర్నేషనల్, నయనతార ఈ డాక్యుమెంటరీలో అనుమతి లేకుండా చంద్రముఖి చిత్రంలోని ఫుటేజ్‌లను ఉపయోగించారని ఆరోపిస్తూ మద్రాస్ హైకోర్టులో కేసు దాఖలు చేసింది.చంద్రముఖి ఫుటేజ్‌ను డాక్యుమెంటరీ నుండి తొలగించాలని, సినిమా ద్వారా వచ్చిన లాభాన్ని సమర్పించాలని, రూ.5 కోట్ల పరిహారం చెల్లించాలని పిటిషన్‌లో డిమాండ్ చేశారు. ఈ విషయానికి సంబంధించి నోటీసు పంపినప్పటికీ, ఆ ఫుటేజ్‌ను ఇప్పటికీ డాక్యుమెంటరీలో ఉపయోగిస్తున్నారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసును న్యాయమూర్తి సెంథిల్‌కుమార్ ముందు విచారించారు. ఆ సమయంలో, ఈ అంశంపై చర్చలు జరుగుతున్నాయని డార్క్ స్టూడియో వాదించింది. అయితే, పిటిషనర్ ఇప్పటివరకు ఎటువంటి సమాచారం అందలేదని , ఎటువంటి సమాధానం దాఖలు చేయలేదని అన్నారు. న్యాయమూర్తి డార్క్ స్టూడియోకు సమాధానం దాఖలు చేయడానికి అక్టోబర్ 6 వరకు సమయం ఇచ్చి, విచారణను ఆ రోజుకు వాయిదా వేశారు.





## మీ ముఖంపై ఈ లక్షణాలు కనిపిస్తే చెడు కొలెస్ట్రాల్ పెరుగుతున్నట్లే..

శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల ప్రమాదమేనన్న విషయం వైద్యులు పదేపదే చెబుతుంటారు. కొలెస్ట్రాల్ గురించి తెలుసుకోవాలంటే లిపిడ్ పరీక్ష ద్వారా మాత్రమే తెలుసుకోవచ్చు. కానీ శరీరంలో %వాణూ% అంటే చెడు కొలెస్ట్రాల్ పెరగడం మొదలవుతుందని సూచించే కొన్ని లక్షణాలు శరీరంపై కనిపిస్తాయి. ఈ లక్షణాలను సరైన సమయంలో అర్థం చేసుకుంటే, జీవనశైలి, ఆహారంలో మార్పుల ద్వారా వాటిని నియంత్రించవచ్చు. మీరు ముఖంపై అలాంటి గుర్తులు కనిపిస్తే, ఖచ్చితంగా మీ కొలెస్ట్రాల్ చెక్ చేసుకోండి.చర్మం పసుపు:

ముఖంపై పసుపు రంగు కనిపిస్తే అది రక్త ప్రసరణ సరిగా జరగకపోవడం వల్ల వస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు అది రక్త ప్రసరణను అడ్డుకుంటుంది. దీని కారణంగా చర్మంపై పసుపు రంగు కనిపించడం ప్రారంభమవుతుంది.ముఖం మీద గడ్డలు కనిపిస్తున్నాయి:

కొన్నిసార్లు ముఖంపై చిన్న చిన్న గడ్డలు కనిపిస్తాయి. నొప్పి లేకుండా జరిగేది. అలాంటి చిన్నపాటి గడ్డలను విస్మరిస్తుంటారు. కానీ సాధారణంగా కళ్ల చుట్టూ ఏర్పడే ఈ గడ్డలు అధిక చెడు కొలెస్ట్రాల్ అని అర్థం.


కళ్ళు చుట్టూ పసుపు మచ్చలు:

చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు, కళ్ల చుట్టూ లేత పసుపు రంగు దద్దుర్లు, కొన్ని చిన్న పసుపు మొటిమలు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిపించినట్లయితే చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి సంకేతాలుగా గుర్తించండి.

ముఖం మీద వాపు:

ముఖం మీద వాపు రావడానికి చాలా కారణాలు ఉండవచ్చు. కానీ కొన్నిసార్లు చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల కూడా ఈ వాపు వస్తుంది. దీని వల్ల ముఖం ఉబ్బినట్లు కనిపిస్తుంది. లేదా చర్మం పూర్తిగా పొడిబారుతుంది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించండి.)



## వంకాయతో ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు..! ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..

వంకాయ ఆరోగ్యానికి చాలా మంచిది. విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంది. పలు రకాల ఆరోగ్య సమస్యలు రాకుండా చెక్ పెట్టొచ్చునని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వంకాయ తినటం వల్ల గుండె సమస్యలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గిస్తుంది. గుండె జబ్బులకు ప్రధాన కారణమయ్యేవాటి నుంచి కాపాడుతుంది. వంకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది.

వంకాయ తీసుకోవటం వల్ల గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది. రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగదు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహారంలో వంకాయను చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు. వంకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండే ఫ్రీరాడికల్స్ ను నశింపజేసి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా కాపాడడంలో సహాయపడతాయి. వంకాయలో పిండి పదార్థాలు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. వంకాయలోని పొటాషియం శరీరంలోని హైడ్రైట్లను తొలగించి గుండె సమస్యలను నివారిస్తుంది. వంకాయ శరీరంలో కొవ్వులను కరిగిస్తుంది. వంకాయలోని ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బీ3, బీ6, బీటా కెరోటిన్, యాంటీఆక్సిడెంట్లు తదితర పోషకాలు గుండెపోటు ముప్పును తగ్గిస్తాయి. రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. వంకాయ తినడం బరువు తగ్గడానికి చాలా మంచిది. ఇది కొవ్వు బర్నింగ్ రేటును మరింత పెంచుతుంది. టైప్-2 మధుమేహం రోగుల రక్తంలోని చక్కెర్ల (గ్లోకోజ్) స్థాయిని తగ్గించడంలో వంకాయ బాగా పనిచేస్తుంది. రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది.

## ‘ఇది బంతా లేక మిస్సైలా’..

టీం ఇండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పునరాగమనం ఊహించినట్లే జరిగింది. గాయం కారణంగా ఇంగ్లాండ్ పర్యటనలో టెస్ట్ సిరీస్ నుంచి తప్పుకున్న జస్ప్రీత్ బుమ్రా, ఆసియా కప్ తొలి మ్యాచ్ లోనే తన మ్యాజిక్ చూపించడానికి ఎక్కువ సమయం తీసుకోలేదు. యుఎఇతో జరిగిన టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో, బుమ్రా కేవలం 10 బంతుల్లోనే టీం ఇండియా తరపున తొలి వికెట్ తీసుకున్నాడు. బుమ్రా ఒక వికెట్ తీయడం ద్వారా తన ఖాతాను తెరిచాడు. కానీ ప్రత్యేకత ఏమిటంటే అతను ఈ మ్యాజిక్ చేసిన బంతిని చూస్తే కచ్చితంగా షాక్ అవ్వాల్సిందే. ప్రపంచ క్రికెట్‌లోని దిగ్గజ బ్యాటర్స్ దగ్గర కూడా సమాధానం లేని యార్కర్ అది. యూఏఈ తరపున అనుభవం లేని ఓపెనర్ ఈ బంతిని తాళలేక వికెట్ సమర్పించుకున్నాడు.ఆసియా కప్ 2025లో భాగంగా భారత జట్టు తమ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 10 బుధవారం దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో యూఏఈతో తలపడింది. 47 రోజుల తర్వాత మైదానంలోకి తిరిగి వస్తున్న బుమ్రాను చూడటానికి భారత అభిమానులు కూడా ఎదురు చూస్తున్నారు. ఇంగ్లాండ్ పర్యటనలో నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. దీని కారణంగా అతను చివరి మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. అప్పటి నుంచి టీం ఇండియా కూడా ఆటకు దూరంగా ఉంది. ఆసియా కప్‌తో తిరిగి వస్తోంది.కానీ ఇది మాత్రమే కాదు, 2024 టీ20 ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత బుమ్రా ఈ ఫార్మాట్‌లో టీమిండియా తరపున ఆడుతున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, బుమ్రా మునుపటిలాగే అదే లయలో బౌలింగ్ చేయగలడా లేదా అనే దానిపై అందరి దృష్టి ఉంది. బుమ్రా తన సామర్థ్యాన్ని చూపించడానికి ఎక్కువ సమయం తీసుకోలేదు. బుమ్రా మొదటి ఓవర్‌లో విజయం సాధించలేదు. కానీ, రెండవ ఓవర్‌లోని నాల్గవ బంతిలోనే విజయం సాధించాడు. అతని బంతి లేజర్ గైడెడ్ క్షిపణి వలె వేగంగా, ఖచ్చితమైనది. అది లక్ష్యాన్ని చేధించింది. %ఖూజు% ఓపెనర్ అలీషాన్ షరాఫు గాలిలో కూడా పడలేదు. అతని ఆఫ్ స్టంప్ నేలపై పడిపోయింది.




## టీ20 ప్రపంచ కప్ విజయంలో హీరోలు..

ఆసియా కప్‌లో భారత్ తన ప్రచారాన్ని సెప్టెంబర్ 10న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో యూఏఈతో ప్రారంభించనుంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టు ఈ టైటిల్‌ను గెలుచుకునే బలమైన పోటీదారుగా పరిగణిస్తున్నారు. అయితే, జట్టులో చాలా కీలక మార్పులు జరిగాయి. టీ20 ప్రపంచ కప్ గెలిచిన జట్టులోని చాలా మంది ఆటగాళ్లు ఈసారి జట్టులో లేరు. కొంతమంది ఆటగాళ్లు రిటైర్ అయ్యారు. కొందరు గాయపడ్డారు లేదా విశ్రాంతి తీసుకున్నారు.

మారిన టీమిండియా..

టీ20 ప్రపంచ కప్ గెలిచినప్పటి నుంచి భారత జట్టు అనేకసార్లు 225 కంటే ఎక్కువ పరుగులు చేసింది. భారత జట్టు సులభంగా భారీ స్కోర్లు సాధించగలదని చూపించింది. కానీ, ఆ విజయం తర్వాత చాలా మార్పులు వచ్చాయి. ఆసియా కప్ కోసం భారత జట్టులో చాలా కొత్త ముఖాలు ఉన్నాయి.

ఆ ఏడుగురు ఆటగాళ్లు భారత జట్టులో లేరు..

టీ20 ప్రపంచ కప్ గెలిచిన ఏడుగురు ఆటగాళ్ళు ఈసారి ఆసియా కప్ జట్టులో లేరు. వీరిలో ముగ్గురు ఆటగాళ్ళు %-% విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యారు. రిషబ్ పంత్ గాయపడ్డాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో నాల్గవ టెస్ట్‌లో అతని కాలికి గాయమైంది. యశస్వి జైస్వాల్‌ను రిజర్వ్‌లో ఉంచారు. యుజ్వేంద్ర చాహల్‌ను జట్టులోకి ఎంపిక చేయలేదు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో మంచి ప్రదర్శన తర్వాత మహమ్మద్ సిరాజ్‌కు విశ్రాంతి ఇచ్చారు.2024 టీ20 ప్రపంచ కప్ నుంచి ఆసియా కప్ 2025 కోసం భారత జట్టులో లేని ఆటగాళ్ళు..

రోహిత్ శర్మ: టీ20, టెస్టుల నుంచి రిటైర్ అయ్యాడు.

విరాట్ కోహ్లీ: టీ20, టెస్టుల నుంచి రిటైర్ అయ్యాడు.

రవీంద్ర జడేజా: %ట%20 నుంచి రిటైర్ అయ్యారు.

రిషబ్ పంత్: కాలి గాయంతో బాధపడుతున్నాడు.

యశస్వి జైస్వాల్: రిజర్వ్‌లలో చేర్చబడింది.

యుజ్వేంద్ర చాహల్: జట్టులోకి ఎంపిక కాలేదు.

మహమ్మద్ సిరాజ్: ఇంగ్లాండ్ సిరీస్ తర్వాత విశ్రాంతి తీసుకున్నారు.

ఆసియా కప్ కోసం భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా.

రిజర్వ్ ఆటగాళ్లు: యశస్వి జైస్వాల్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధృవ్ జురెల్.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..